**విదేశాంగ శాఖ సంప్రదింపులకై రష్యా వెళ్ళిన విదేశాంగ కార్యదర్శి (మార్చ్ 17, 2017)**

మార్చ్ 18, 2017

16-17 మార్చ్, 2017 న రష్యా లో జరిగిన విదేశాంగ శాఖ సంప్రదింపుల కొరకు విదేశాంగ కార్యదర్శి డా. ఎస్. జయశంకర్ రష్యా వెళ్లారు. రష్యన్ ఫెడరేషన్ ఉప విదేశాంగ మంత్రి HE Mr ఇగోర్ మొర్గులోవ్ మరియు రష్యన్ ఫెడరేషన్ ఉప విదేశాంగ మంత్రి HE Mr సెర్గే ర్యాబ్కోవ్ తో ఆయన చర్చలు జరిపారు. రానున్న 18 వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశానికి సన్నాహాలు, 1-2 జూన్ 2017 న జరిగే XXI సెయింట్ పీటర్స్బర్గ్ ఎకనామిక్ ఫోరం (SPIEF) లో ముఖ్య అతిధిగా భారత ప్రధాన మంత్రి పాల్గొనుట, మరియు భారత్ మరియు రష్యా ల మధ్య దౌత్య సంబంధాల 70 వ వార్షికోత్సవ సంబరాల సన్నాహాలతో సహా, వారు భారత్ మరియు రష్యా ల ద్వైపాక్షిక సంబంధాలలోని అన్నీ అంశాలను చర్చించారు. ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలలో మరియు అంతర్జాతీయ సంస్థల సంస్కరణ విషయంలో ఏకాభిప్రాయం, తీవ్రవాదం మరియు యాంటీ-నార్కోటిక్స్ కు వ్యతిరేకంగా పోరాటంలో సహకారం మరియూ SCO, BRICS మరియు RIC వంటి ప్రాంతీయ కూటములలో సహకారం వంటి అంశాలను వారు గమనించారు.

డా. జయశంకర్ రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుని విదేశాంగ విధాన సహాయకుడు అంబాసిడర్ యూరీ ఉషకోవ్ ను మరియు ఫెడరేషన్ కౌన్సిల్ యొక్క విదేశ సంబంధాల కమిటీ ఛైర్మన్, HE Mr కొన్స్టాంటిన్ కోసచేవ్ ను మర్యాదపూర్వకంగా కలిసారు.

చర్చలు నిర్మాణాత్మక మరియు ముందు చూపు వాతావరణంలో సాగాయి మరియు భారత్-రష్యా సంబంధాల యొక్క బలమైన పునాదులను మరియు రెండు దేశాలు ఈ సంబంధాలకు ఇచ్చే ప్రాముఖ్యతను ప్రతిబింబించాయి.

న్యూ ఢిల్లీ
మార్చ్ 18, 2017